


# జాబిలి

కె. హనుమంతరావు

అనగా అనగా ....

"ఒక రామనాథంగారు, పార్వతమ్మగారు; ఇంకో సోమనాథంగారు, లక్ష్మమ్మగారు.

రామనాథం, పార్వతమ్మగార్ల కో జాబిలి; సోమనాథం, లక్ష్మమ్మగార్ల కో జాబిలీ—ప్రియరావు.

రామనాథం, పార్వతమ్మగార్ల కింకెవరూ లేరు. సోమనాథం, లక్ష్మమ్మగార్ల కింకో వాణి ఉంది.

రామనాథంగారు, సోమనాథంగారు ఒకే కోర్టులో ప్లీడర్లు.

పార్వతమ్మగారు, లక్ష్మమ్మగారు ఒకే గుడిలో పురాణ కాలక్షేపం.

రామనాథంగారికి బోలెడు డబ్బుంది; సోమనాథంగారి కింకా బోలెడు డబ్బుంది.

రామనాథంగారూ, సోమనాథంగారూ చాలా ఆప్తులు, స్నేహితులు, బంధువులు.

పార్వతమ్మగారు, లక్ష్మమ్మగారు—డిటో.

జాబిలి, వాణి డిటో—పెద్దయ్యాక.

కాకముందు, జాబిలి, జాబిలీ ప్రియరావు చాలా ఆప్తులుగా, స్నేహితులుగా, బంధువులుగా ఉండే వాళ్లు.

అప్పుడు వాళ్ల పేర్లు ముద్దుగా పాప, బాబు; నిజంగా జానకి, రామారావు.

జానకి, జాబిలిగా మారింది పదమూడో యేట, అక్టోబరు పద్నాలుగో తారీఖున.

ఆరోజు కోయిలలు కూశాయి; కోటి మల్లెలు విరిశాయి. 'కిసలయాలు' చిగిర్చాయి; దేవతలు గులాబీలు కురిపించారు; నెమళ్లు నాట్యం చేశాయి. వెన్నెల బాగా కురిసింది; లోకమంతా మెరుపు పూత పూసుకుంది....

రామారావు జాబిలీ— ప్రియరావుగా మారిందారోజునే.

ఆరోజు రెండో ప్రపంచయుద్ధం మొదటిరోజుకన్నా, భారతదేశం స్వతంత్రమైన నాటికన్నా, మహాత్ముడు నిర్యాణం పొందిన దినం నాటికన్నా, మేర్లిన్ మన్రో ఈలోకాన్ని వదిలిన నాటికన్నా —ఇంకో పెద్దక్షరాలతో రామారావు మెదడులో చెక్కబడింది.

"ఒక కొత్త శకానికి నాంది", "ఒక నూతన యుగానికి పునాది", "చరిత్రలో నూతన అధ్యాయం", "జీవిత నాటకానికి



